రాగం :

తాళం :

రచన : ఇంద్రగంటి శ్రీకాంత శర్మ

సంగీతం :

గానం :

# 112. తేనెల తేటల మాటలతో

ప॥ తేనెల తేటల మాటలతో - మన దేశమాతనే కొలిచెదమా

భావం భాగ్యం కూర్చుకొని - ఇక జీవనయానం చేయుదమా ॥తేనెల॥

చ॥1 సాగర మేఖల చుట్టుకొని - సుర గంగ చీరగా మలచుకొని

గీతాగానం పాడుకొని - మన దేవికి యివ్వాలి హారతులు... ॥తేనెల॥

చ॥2 గాంగ జటాధర భావనతో - హిమశైల రూపమే నిలబడగా

గలగల పారే నదులన్నీ - ఒక బృందగానమే చేస్తుంటే... ॥తేనెల॥

చ॥3 ఎందరొ వీరుల త్యాగఫలం - మన నేటి స్వేచ్ఛకే మూలబలం

వారందరినీ తలచుకొని - మన మానస వీధిని నిలుపుకొని.... ॥తేనెల॥